

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 173 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 20, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి



**నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ**
**గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు**
**రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు**
**ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం**
**నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్**

**హైదరాబాద్, మే19(జై భీమ్ డెస్క్) :**

నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు

- మిగతా 2లో..



# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

**తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్**
**అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే**



5



# మళ్లీ కోవిడ్ కలకలం

**నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్**

**ముంబై,మే19(జై భీమ్ న్యూస్):**

కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తోంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్..తదితర దేశాల్లో ఇటీవల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

**ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా**
**సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,మే19(జై భీమ్ న్యూస్):**

అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.



# శ్రీవారికి అఖండాల విరాళం

**తిరుమల,మే19(జై భీమ్ న్యూస్):**

తిరుమల శ్రీవారికి శతాబ్దాల అనంతరం అఖండాలను మైసూరు రాజమాత ప్రమోదా దేవి విరాళంగా అందజేశారు. రంగనాయకుల మండపంలో రెండు భారీ వెండి అఖండ దీపాలను సోమవారం అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహారాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు- చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించారు. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఇఒ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు చొరవ అభినందనీయం


**ఇటీవలి భేటీపై బాబుకు బిల్‌గేట్స్ లేఖ**

**అమరావతి,మే19(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవను అభినందిస్తూ గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ సోమవారం లేఖ రాశారు. ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం మధ్య ఇటీవల జరిగిన ఒప్పందం, సమావేశాన్ని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు తన బృందంతో ఢిల్లీ వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బిల్ గేట్స్ అన్నారు. మంచి వాతావరణంలో సంప్రదింపులు జరపడం సంతోషంగా ఉందన్నారు. పేదలు అట్టడుగు వర్గాల విద్య, ఆరోగ్యం సహా వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిపైనా గేట్స్ ఫౌండేషన్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆరోగ్య రంగాన్ని పటిష్ట పరచడం, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్, ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్, మెడ్-టె-క్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడం, వ్యవసాయంలో నాణ్యమైన విత్తనాల తయారీ, సాయిల్ హెల్త్ మోనిటరింగ్, తల్లీబిడ్డల ఆరోగ్యానికి మైక్రోన్యూట్రీ-యంట్లు- అందించే అంశాలపై ఇరువురం చర్చించామని బిల్‌గేట్స్ గుర్తు చేశారు. పాలనలో టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను బలోపేతం చేసేందుకు, మెరుగైన సేవలు అందించేందుకు మీరు చూపిన ఆసక్తి, చిత్తశుద్ధి మీ విజన్‌కు నిదర్శనం. మీరు ఆశించే ఏఐ డ్రివెన్ డిసిషన్ మేకింగ్, రియల్ టైమ్ డేటా సిస్టమ్, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ వంటివి మీ నాయకత్వ ప్రతిభను ప్రస్ఫుటం చేస్తున్నాయి. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో... ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మీరు చేస్తున్న కృషి ఆంధప్రదేశ్‌కే కాదు భారత్‌తో సహా, అల్పాదాయ



దేశాలకు ఉపయోగపడుతుంది. ఈసారి నా భారతదేశ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నాటికి... మీ నాయకత్వం- మన భాగస్వామ్యంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో అద్భుతమైన పురోగతి సాధించగలమని చెప్పగలను. గేట్స్ ఫౌండేషన్ -ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యం మున్ముందు కొనసాగాలని, కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర భవిష్యత్‌పై సానుకూల ప్రభావాన్ని చూపాలని ఆశిస్తున్నాను' అని లేఖలో బిల్‌గేట్స్ ప్రస్తావించారు.




**యూట్యూబర్ జ్యోతి నుంచి విద్యార్థి దేవేంద్ర వరకు11 మందిపై దేశ ద్రోహం కేసు**

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# యూట్యూబర్ జ్యోతి నుంచి విద్యార్థి దేవేంద్ర వరకు11 మందిపై దేశ ద్రోహం కేసు

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు ఎక్కువయిపోయారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు.భారత్,పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు,ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు.వీరంతా హర్యానా, పంజాబ్,ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం.ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే..

**1) జ్యోతి మల్హోత్రా**

జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్.33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది.యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది.ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది.ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది.

**2) దేవేంద్ర సింగ్ దిల్వాన్**

పంజాబ్‌లోని మస్తఫర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్వాన్ పాటియాల లోని ఖల్స కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు.కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది.అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు,గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు.పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు ఒప్పుకున్నాడు.

**3) తారిఖ్**

తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం.పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు,కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి.

**4) అర్మన్**

23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు.హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు.

**5) నౌమన్ ఇల్లహి**

24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా.నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టుకున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి.అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి.

**6) షహజాద్**

ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్,భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు.పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు.దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది.

**7) మహ్మద్ ముర్తాజా అలీ**

మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

**8) గజాలా**

పంజాబ్‌కు చెందిన ఈమె పాకిస్తాన్‌కు డబ్బులు చేరవేస్తూ ఉండేది. ఈమెది పంజాబ్‌లోని మలెర్‌కోట్ల.

**9) యామిన్ మహ్మద్**

పాకిస్తాన్ ఇతడ్ని విభిన్నమైన పనులు చేయడానికి ఎంపిక చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పంజాబ్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు.

**10) సుఖ్‌ప్రీత్ సింగ్**

పంజాబ్లోని గుర్‌దాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్‌ను పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేస్తున్నట్లు గుర్తించారు. పంజాబ్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

**11) కరన్‌బీర్ సింగ్**

పంజాబ్‌కు చెందిన కరన్‌బీర్ సింగ్‌కు నేరుగా ఐఎస్ఐతోటే సంబంధాలు ఉన్నాయి.ఇతడు భారత ఆర్మీకి చెందిన కీలక సమాచారాన్ని ఐఎస్ఐకి చేరవేసినట్లు తేలింది.పంజాబ్ పోలీసులు గుర్‌దాసపూర్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు.

## పాలస్తీనియన్లకు పరిమిత ఆహారానికి కేబినెట్ ఆమోదం



ఇజ్రాయిల్ గాజాపై వరుస దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఈ దాడుల వల్ల వేలాది మంది పాలస్తీనియన్లు చనిపోగా.. మరికొంతమంది ఆకలితో మృతి చెందారు. ఇదిలా ఉండగా.. ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తున్నప్పటికీ గాజాలోని పాలస్తీనియన్లకు ఆహార సరఫరాను సైతం ఇజ్రాయిల్ నిలిపివేసింది. అయితే తాజాగా ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) సిఫార్సుల మేరకు పరిమిత ఆహారాన్ని పాలస్తీనియన్లకు సరఫరా చేసేందుకు తన కేబినెట్ ఆమోదించినట్లు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు చెప్పారని సోమవారం యూరోన్యూస్ నివేదించింది. ఇటీవల ఇజ్రాయిల్ పాల్పడిన భూ ఉపరితల దాడుల వల్ల వందమందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడుల తర్వాతనే నెతన్యాహు పాలస్తీనియన్లకు ఆహారాన్ని సరఫరా చేయడానికి ఆమోదించినట్లు యూరో న్యూస్ తెలిపింది.

## నూతన వధూవరులది నూతన జీవితం

**కొత్త జీవితంలోనికి అడుగుపెట్టిన కొత్తజంట**
**నూతన వివాహ జంటను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**



వర్ధన్నపేట(జై భీమ్ న్యూస్)

వివాహ బంధంతో ఒకటైన నూతన జంటను మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్, డాక్టర్ బరిగెల శివ.సోమవారం జరిగిన వివాహంలో రాజు,సంపూర్ణ లను మనస్ఫూర్తిగా అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల చైర్మన్ నూతన వధూవరులను ఉద్దేశించి నాన్యమైన సూచన చేస్తూ నూతన వివాహ బంధానికి బలమైన సంకల్పాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమాజంలో వివాహ బంధంతో పాటు బలమైన శక్తిగా ఎదగాలంటే ఎన్నో పొ ఒడిదోడుకులను తట్టుకోవాలని తెలిపారు.ఎఫ్ఎస్ సిఎస్ ఫంక్షన్ హాల్ రెడ్డిపాలెం జరిగిన ఈ వివాహ వేడుకల్లో నూతన వధూవరుల కుటుంబ సభ్యులు,జై భీమ్ సంస్థల చైర్మన్ తోపాటు స్నేహితులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అశోకా యూనివర్శిటీ ప్రొఫెసర్ అరెస్ట్ కేసును విచారణకు స్వీకరించిన సుప్రీం

న్యూఢిల్లీ : అశోకా యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్ అరెస్ట్‌పై అత్యవసర విచారణకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయి సోమవారం అంగీకరించారు. సోనిపట్‌లోని రాయ్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని మౌఖికంగా విజ్ఞప్తి చేశారు. " దేశభక్తి ప్రకటన చేసినందుకు ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేశారని, దయచేసి రేపు లేదా మరుసటి రోజు జాబితా చేయండి " అని సిజెఐ ఎదుట హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును కోరారు. భారత న్యాయ సంహిత కింద దేశ సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతను ప్రమాదంలో పడేసేలా చేయడం మరియు వివిధ సమూహాల మధ్య శతృత్వాన్ని ప్రోత్సహించడం వంటి అభియోగాలపై తనను అరెస్ట్ చేసినట్లు న్యాయవాదుల్లో ఒకరైన కపిల్ బాల్యాన్ పేర్కొన్నారు. ఖాన్‌పై నమోదైన అభియోగాలు పనికిమాలినవి అని మరియు సోషల్‌మీడియాలో చాలామంది రాజకీయ నేతలు, రిటైర్డ్ ఆర్మీ అధికారులు ఇటువంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఆరేషన్ సిందూర్‌పై సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన అలీఖాన్ మహ్మూదాబాద్‌ను హర్యానా పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. రెండు కేసుల్లో ఒక దానిలో ఖాన్‌ను రెండు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. జతేరి గ్రామ సర్పంచ్ యోగేష్ జతేరి దాఖలు చేసిన రెండవ కేసులో ఆయనను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.



# వివాహ "బంధం" విలువైనది



**వెలకట్టలేని నూతన విలువలతో ఒక్కటైన నూతన జంట**
**ఉన్నతమైన చదువులు వివాహ బాంధవ్య జీవితంలో ఉపయోగపడతాయి**
**ఉన్నతమైన ప్రయోజకులై సమాజానికి సేవ చేయండి**
**నూతన వివాహ బంధం నూతన తలంపులతో ఆశీర్వదింపబడాలి**
**నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

వివాహ బంధం ఎంత విలువైనదో నూతనంగా ఒక్కటైన జంట ఫలభరితంగా ఆశీర్వాద భరితంగా సమాజం ముందు నిలదోక్కుకొని ఉన్నతమైన విలువలతో జీవితాన్ని కొనసాగించినప్పుడు సమాజం అట్టి నూతన జంట పట్ల ఎంతో గర్వపడుతుందని నూతన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అన్నారు.సోమవారం జరిగిన డాక్టర్ వినయ్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్,డాక్టర్ కిరణ్మయి ఎండి మైక్రో బయాలజీ వివాహ వేడుక కేఎల్ కన్వెన్షన్ బడంగ్పేట్ దగ్గర రిసెప్షన్ జరగగా దానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించడం జరిగింది,ఈ కార్యక్రమంలో రవి,బాబు, గిరీష్, శ్రీనివాస్ మహారాజ్, ఆనంద్ తదితరులు పాలొగొన్నారు.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి





మొదటి పేజీ తరువాయి

ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బహుప్రాయోజితాలు..
# తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తా డు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్థమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్దతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్ధతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది. పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తున్నాయి. ప్రపంచ వ్యవసాయంలో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# తాత్విక కవిత్వానికి మార్గదర్శి

తెలుగు సాహిత్యంలో తాత్విక భావనలకు, మానవీయ విలువలకు ఒక మౌలిక రూపాన్ని ఇచ్చిన మహాకవి అబ్బూరి రామకృష్ణారావు (మే 20, 1896 – ఏప్రిల్ 30, 1979). కవిగా, పండితుడిగా, విమర్శకుడిగా, నాటక కర్తగా, గ్రంథాలయ శాస్త్రవేత్తగా, ఆచార్యుడిగా ఎన్నో రంగాల్లో ఆయన రచనా సామర్థ్యం వెలిసింది. ఆధునిక ఆంధ్ర సాహిత్య నిర్మాణానికి ఆయన పునాది వేశారు. గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావులతో కలసి అబ్బూరిని ఆధునిక తెలుగు కవిత్వ త్రయంగా పరిగణిస్తారు. సంప్రదాయ భావనల్ని ఆధునిక విశ్లేషణతో కలిపి, తాత్విక అంశాలను కవిత్వంలో కలపడం ఆయన ప్రత్యేకత. అబ్బూరి రామకృష్ణారావు గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని అనంతవరం గ్రామంలో 1896 మే 20న జన్మించారు. ఆయన తండ్రి లక్ష్మీనరసింహ శాస్త్రి ఒక సంస్కృత పండితుడు. చిన్నతనం లోనే తిరుపతి వెంకట కవులతో పరిచయం ఏర్పడింది. మైసూరు సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం చేసి, అక్కడ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మతో స్నేహితుడయ్యారు. తెలుగు, సంస్కృత భాషలలో పటిమతో పాటు ఇంగ్లీషు మీద కూడా మంచి పట్టు సంపాదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు భాషాధ్యాపకుడిగా, అనంతరం లైబ్రేరియన్‌గా, విద్యా సంస్కర్తగా సేవలందించారు. ఆయన నాటక రంగంలో కూడా విశేషంగా పాల్గొన్నారు. నాటక రచయితగానే కాకుండా, నటుడిగా, ప్రయోక్తగా కూడా ఆయన సారథ్యం వహించారు. అభ్యుదయ రాజకీయ ఆలోచనలకు అబ్బూరి దగ్గరగా ఉన్నారు. మానవతా వాదాన్ని ఆయన రచనల్లో స్థిరంగా నిలిపారు. భారతీయ మానవతా భావనలకే కాక, మైఖేల్ బకునిన్, ఎం.ఎన్.రాయ్ వంటి అభ్యుదయ వాదుల ఆలోచనలూ ఆయన రచనల మీద ప్రభావం చూపాయి. ఎం.ఎన్.రాయ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలుండడం వల్ల ఆయన రచనల్లో సామాజిక విశ్లేషణ గాఢంగా కనిపిస్తుంది. తెలుగు కవిత్వానికి అబ్బూరి రామకృష్ణారావు చేసిన సేవ విశిష్టమైనది. తాత్వికతతో కూడిన భావ కవిత్వాన్ని ఆయన ప్రచురించారు. నన్నయ నాటి అక్కరలలోని కవిత్వ పద్ధతులకు కొత్త దారి చూపుతూ, నూతన ఛందస్సులు, భిన్న శైలులను ఆవిష్కరించారు. ఆయన పదాల లోతు, సంస్కృత శైలి గాంభీర్యంతో కూడిన కవిత్వం తెలుగు పాఠకులపై లోతైన ప్రభావాన్ని చూపింది. "జీవిత ధ్యానం", "మార్గదర్శి", "దీపిక" వంటి కవితా సంపుటులు తాత్విక భావ జాలానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలిచాయి. భావ వ్యక్తీకరణలో ఆయన ప్రఖ్యాతి పొందిన "ఊహా గానము – పూర్వప్రేమ" పద్య గీతాలు, "మల్లికాంబ" వంటి ఖండ కావ్యాలు, "నదీ సుందరి" వంటి నాటకాలు, "మంగళ సూత్రం" వంటి కథా రచనలు తెలుగు సాహిత్యంలో విలక్షణ స్థానాన్ని సంపాదించు కున్నాయి. "సూర్యరాజు చెప్పిన కథలు", "కల్పనా కథలు", "ఎర్రగన్నేరు", "మేఘూ లేఖ్యములు" వంటి రచనలు అబ్బూరి భావ పరిపక్వతను నిబద్ధతతో కలిపిన మిశ్రమంగా నిలుస్తాయి. విమర్శనా రచనలలో ఆయన ప్రవేశం సాహిత్య విశ్లేషణకు కొత్త లోతు అందించింది. కవిత్వాన్ని కేవలం హృదయ స్పందనగా కాక, తాత్వికమైన, మానవీయమైన స్పందనగా అర్థం చేసుకోవడంలో ఆయన విమర్శన శైలికి ప్రత్యేకత ఉంది. అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణంలో, వారి మానిఫెస్టో రూపకల్పనలో అబ్బూరి కీలకంగా వ్యవహరించారు. శ్రీశ్రీ వంటి ఎందరో కవులు అబ్బూరి ప్రభావాన్ని గురువుగా పేర్కొన్నారు. సాహిత్య సంస్థల కార్యకలాపాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్ర సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, తెలుగు సాహిత్య పరిషత్తు నాయకులుగా సేవలందించారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా ఆయన మేధో సంపద విద్యార్థులకు ప్రసాదించారు. తాత్వికత, విమర్శ, నాటక, కవితా రంగాలలో అందించిన బహుముఖ సేవల వల్ల ఆయన తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1979 ఏప్రిల్ 30న అబ్బూరి రామకృష్ణారావు కన్నుమూశారు. కానీ ఆయన రచనల కాంతి ఇంకా తెలుగు భావజాలాన్ని అలంకరిస్తూనే ఉంది. భావ ప్రకాశనకు గంభీరతను జోడించిన వారి రచనలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. అబ్బూరి రామకృష్ణారావు వ్యక్తిత్వం, రచనా వైవిధ్యం, తాత్విక దృక్పథం తెలుగు సాహిత్యానికి అపూర్వమైన కానుక. ఆయన వారసత్వం భావ ప్రపంచానికి మాత్రమే కాదుసామాజికంగా కూడా దారి నిర్దేశకంగా నిలిచినదే.

# జో బైడెన్‌కు క్యాన్సర్

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఆయన కార్యాలయం ఆదివారం తెలిపింది. మూత్ర సంబంధిత లక్షణాలు, ప్రోస్టేట్ నాడ్యూల్ కనిపించిన తర్వాత బైడెన్‌ను గత వారం వైద్యులు చూశారు. శుక్రవారం ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ప్రోస్టేట్ క్యాన్సర్‌లకు గ్లీసన్ స్కోర్ అని పిలువబడే స్కోర్ ఇవ్వబడుతుంది. ఇది సాధారణ కణాలతో పోలిస్తే క్యాన్సర్ కణాలు ఎలా కనిపిస్తాయో 1 నుండి 10 స్కేల్‌లో కొలుస్తుంది. బైడెన్ కు ఈ స్కోరు 9 అని, క్యాన్సర్ విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని ఆయన కార్యాలయం పేర్కొంది. ప్రోస్టేట్ క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించినప్పుడు, అది తరచుగా ఎముకలకు వ్యాపిస్తుంది. స్థానికీకరించిన క్యాన్సర్ కంటే మెటాస్టాసైజ్డ్ క్యాన్సర్ చికిత్స చాలా కష్టం ఎందుకంటే మందులు అన్ని కణితులను చేరుకోవడం, వ్యాధిని పూర్తిగా తొలగించడం కష్టంగా ఉంటుంది.



# పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతా

ఉక్రెయిన్‌లో రక్తపాతాన్ని ముగించడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతానని అమెరికా అధ్యక్షులు ట్రంప్ పేర్కొన్నారు. కాల్పుల విరమణపై రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మొదటి ప్రత్యక్ష చర్చలు జరిగిన ఒక రోజు తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు. సోమవారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతానని అన్నారు. పుతిన్, ట్రంప్‌ల ఫోన్‌కాల్ సిద్ధం చేయనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ అన్నారు. పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీల మధ్య సమావేశం ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చిన తర్వాత మాత్రమే సాధ్యమవుతుందని అంతకు ముందు ఆయన ప్రకటనలో పేర్కొన్న సంగతి తెలిసిందే. గతమూడేళ్లలో మొదటిసారిగా రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్షంగా చర్చలు జరిగాయి. ఇరు దేశాలు చెరో వెయ్యిమంది ఖైదీలను విడుదల చేసేందుకు అంగీకరించాయని రష్యా ప్రతినిధి బృంద నేత వ్లాదిమిర్ మెదినిస్కీ పేర్కొన్నారు. 2022లో యుద్ధం ప్రారంభమైన తర్వాత కుదిరిన అతిపెద్ద యుద్ధ ఖైదీల మార్పిడి ఒప్పందమిది.

# ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్టాత్మక పిఎస్‌ఎల్‌వి ప్రయోగం ఆదివారం విఫలం అయింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి అత్యంత విశ్వసనీయ పిఎస్‌ఎల్‌వి వాహకనౌక నుంచి భూ పర్యవేక్షక ఉపగ్రహ పరీక్ష జరిపి, ఈ శాటిలైట్‌ను నిర్ణీత కక్షలోకి పంపించాలని నిర్ణయించారు. అయితే ప్రయోగం తరువాత కొద్ది నిమిషాలకే పిఎస్‌ఎల్‌వి సాంకేతిక లోపాలతో కదలకుండా మొరాయించింది. దీనితో ఈ ప్రయోగం విఫలం అయినట్లు ఇస్రో గుర్తించింది. ఈ స్పేస్‌పోర్టు నుంచి ఇస్రోకు ఇది 101వ మిషన్. పిఎస్‌ఎల్‌వి సి 61 వాహక నౌక నిర్ణీత కాలం ప్రకారం తెల్లవారుజామున 5:59 నిమిషాలకు తన లక్షాన్ని పూర్తి చేయాల్సి ఉంది. అయితే మిషన్‌లో సరిగ్గా 12వ నమిషంలో రాకెట్‌లో లోపం తలెత్తినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం విఫలమైన యాత్ర గురించి ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మీడియాకు ఆ తరువాత తెలిపారు. ఇది తమ సంస్థకు 101వ మిషన్. శ్రీహరికోట నుంచి దీనిని తలపెట్టాం. పిఎస్‌ఎల్‌వి నాలుగంచెల వాహక నౌక , ప్రయోగపు రెండో దశ వరకూ అంతా సవ్యంగా సాగింది. అయితే మూడో స్టేజ్ కూడా బాగానే ఆరంభం అయింది. అయితే తరువాతి క్రమంలో లోపాలతో పిఎస్‌ఎల్‌వి మొండికేసిందని, నిర్ణీత లక్షం నెరవేరలేదని ఆయన వైఫల్యాన్ని అంగీకరించారు. మోటారు సంబంధిత సంచాలక వ్యవస్థలో తలెత్తిన ఛాంబర్ ప్రెషర్ లో లోపం పిఎస్‌ఎల్‌వి వైఫల్యానికి దారితీసిందని ఆయన వివరించారు. ఇప్పుడు తమ సాంకేతిక బృందం రంగంలోకి దిగింది. ఎందుకు ఈ యాంత్రిక లోపం తలెత్తిందనేది ఆరా తీస్తోందని , త్వరలోనే అని విషయాలు తెలియచేయడం జరుగుతుందని వివరించారు. విఫల ప్రయోగానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

# ఎయిడ్స్ టీకా అందని ద్రాక్షేనా?

ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో–డెఫిసియన్సీ సింద్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్ఐవి–ఏయిడ్స్కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది. హెచ్ఐవి–ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీజిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి–ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి.నేడు హెచ్ఐవి సోకిన వారికి ఆంటీ–రిట్రో వైరల్ థెరపీ అందుబాటు లో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం లేదా ప్రపంచ హెచ్ఐవి టీకా అవగాహన దినం పాచించుట ఆనవాయితీగా మారింది. 18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది. నేటికీ హెచ్ఐవి–ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్సియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి. అయినప్పటికీ ఎంజై భీమ్ న్యూస్, బిఎన్ఎబిఎస్, మెసాయిక్, విఆర్సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్ధతుల ద్వారా హెచ్ఐవి–ఏయిడ్స్ ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపు మాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి–ఏయిడ్స్కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది. నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాళుగా నిలుస్తున్న హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్ఐవి–ఏయిడ్స్ మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

# రాజ్యాంగమే సర్వోన్నతం : సిజెఐ జస్టిస్ గవాయ్



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగమే సర్వోన్నతమైందని, మూలస్తంభాలుగా ఉన్న వ్యవస్థలన్నీ కలిసి పనిచేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ తెలిపారు. మహారాష్ట్ర, గోవా బార్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏకైక సర్వోన్నత శక్తి అని, న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, చట్టసభలు సమన్వయంతో రాజ్యాంగం ప్రకారమే పనిచేయాలని స్పష్టం చేశారు. దేశ ప్రాథమిక నిర్మాణం బలంగా ఉందని, రాజ్యాంగంలోని మూడు స్తంభాలు సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలని, ఒకదాని పట్ల ఒకటి తగిన గౌరవాన్ని చూపాలని చెప్పారు. దేశం ఆర్థికంగా, సామాజికంగానే కాకుండా సాంస్కృతికంగానూ బలపడుతోందని, ఈ పురోగతిని కొనసాగించాలని అన్నారు. రాజ్యాంగంలోని అన్ని అంగాలు ఒకదానికి ఒకటి సహకరించుకోవడమే ప్రజాస్వామ్య సారాంశమని, ఇది భారత సమాఖ్యకు ప్రాథమిక ఆధారమని చెప్పారు. కోర్టు గౌరవాన్ని ఎవరైనా దెబ్బతీస్తే రాజీపడేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ వెలువరించిన 50 ముఖ్యమైన తీర్పులను వివరించే పుస్తకాన్ని విడుదల చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రజావాణికి 86 వినతులు

జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, పరకాల ఆర్డీఒ డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టూరిజం మేనేజ్మెంట్‌లో నిమ్మల రాజేష్‌కు డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయం టూరిజం మేనేజ్మెంట్ పరిశోధకులు నిమ్మల రాజేష్ కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హిస్టారికల్ మోనుమేంట్స్ ఇన్ నార్త్ తెలంగాణ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ టూరిజం - ఏ స్టడీ అనే అంశంపై టూరిజం మేనేజ్మెంట్ అండ్ హిస్టరీ ఆచార్యులు తక్కళ్ళపల్లి దయాకర్ రావు పర్యవేక్షణలో పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీ కి సమర్పించి నందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరిక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా రాజేష్ తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో నిరుపేద కుటుంబమైన నిమ్మల వెంకటేశ్వర్లు -అరుణ దంపతులకు జన్మించిన రాజేష్ స్వయంశక్తితో, పట్టుదలతో చదువుకోని గ్రామంలోనే డాక్టరేట్ పట్టా పొందిన మొదటి వ్యక్తి కావడం విశేషం. అంతేకాదు గత 15 సంవత్సరాలుగా ఎబివిపి లో పనిచేస్తూ జాతీయవాద సిద్ధాంతాన్ని విద్యార్థుల్లో పెంపోదిస్తూ దేశంకోసం ధర్మం కోసం సమాజ హితం కోసం నిరంతరం పనిచేస్తున్న రాజేశ్ ను ఈ సందర్భంగా ఆ విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, కంతాయపాలెం గ్రామస్తులు అభినందించారు.

# జాతీయ సెమినార్ను విజయవంతంగా చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రానికి సంబంధించిన అధ్యాపక బృందం సోమవారం ఐసీఎస్ఎస్ఆర్, ఎస్ఆర్సి హైదరాబాద్ లోని కార్యాలయంలో డైరెక్టర్ ప్రో. బి సుధాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రో వి బాలకిస్థా రెడ్డిలను కలిసి మార్చి 21,22 తేదీలలో రాజనీతి శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో జరిగిన భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల ప్రాధాన్యత అనే అంశం పై జాతీయ సెమినార్ కు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సెమినార్ను విజయవంతంగా పూర్తి చేసినందుకు అధ్యాపక బృందాన్ని అభినందించడం జరిగింది. దీనిలో భాగంగా ముందే ప్రచురించిన సెమినార్ లో ప్రెజెంటేషన్ పేపర్స్ కు సంబంధించిన పుస్తకాలను వీరికి అందించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్రం అధ్యాపక బృందమైన డాక్టర్ సంకినేని వెంకటయ్య హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్, డాక్టర్ గడ్డం కృష్ణయ్య బి ఓయస్, డాక్టర్ :వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ :వాడపల్లి నాగరాజు, అంకిల శంకర్ స్కాలర్ లు పాల్గొన్నారు.



# ఘనంగా కేయూలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ లో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వ విద్యాలయాల ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేదల సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తి తనకు ఉన్న 400 ఎకరాల భూమిని పేదలకు పంచిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య (1913 %-% 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును కామ్రేడ్ పి.ఎస్. అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడూరి శాస్త్రి ,రవికుమార్, బాలాజీ, ప్రకాష్ రంజిత్, రాంచందర్, రవి గౌరీ శంకర్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో అప్పుల బాధతో మరొక రైతు ఆత్మహత్య

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన రావుల తిరుపతి రెడ్డి (38) అనే రైతు తనకున్న రెండెకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల రూ.10 లక్షలు అప్పు చేసి హార్వెస్టర్ మెషిన్ కొనుగోలు చేసిన తిరుపతి రెడ్డి. పంట దిగుబడి సరిగ్గా లేక అప్పు తీర్చలేనని మనస్తాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ తిరుపతి రెడ్డి.

# ఏఐవైఎఫ్ జాతీయ జాతీయ కార్యదర్శిగా డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



అఖిల భారత యువజన సమైక్య జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ లోని చారిత్రక తిరుపతి నగరంలో రాజేందర్ భవన్ లో నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఈ సభలో జాతీయ నూతన కమిటీని ఎన్నుకోగా.. తెలంగాణ వరంగల్ ప్రాంతానికి చెందిన డాక్టర్ .వల్లి ఉల్లాఖాద్రిని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. వల్లి ఉల్లాఖాద్రి తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి కాకతీయ విశ్వవిద్యాలయ వేదికగా అనేక ఉద్యమాలు నడిపించి 150 పైన పోలీసు కేసులు, జైలు జీవితాలను సైతం ఎదుర్కొని విద్యార్థి జేఏసీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఆ తరువాత ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పని చేశారు. దేశ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతలూగించారు. ఢిల్లీ జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో సంగం విజయానికి ప్రధాన భూమిక పోషించాడు. దేశ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలలో కీలక పాత్ర అదే కాకుండా తెలంగాణ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలపై కెసిఆర్ పాలన కూడా అనేక పోరాటాలు నిర్వహించారు కెసిఆర్ తవ్వుతారాచక పాలనకు వ్యతిరేకంగా ఆయన మీద పోరాటాలు చేసి ఆయన గద్దె దించారు. వల్లి ఉల్లాఖాద్రి సోమవారం ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు విద్యార్థులు, యువకులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇజ్రాయెల్ దాడిలో 103 మంది బలి

దీర్ఘకాలిక దాడుల పీడిత గాజా స్ట్రిప్ మరోసారి ఇజ్రాయెల్ భీకర దాడులతో తల్లడిల్లింది. ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ సేనలు తమ సుదీర్ఘకాలపు టార్గెట్ ఖాన్‌యూనిస్‌పై జరిపిన దాడులలో కనీసం 103 మంది వరకూ దుర్మరణం చెందారు.పలు ఆసుపత్రులకు క్షతగాత్రులు రావడం, చికిత్స పొందుతూ వీరిలో కొందరు మృతి చెందడం జరిగిందని స్థానిక అధికారులు తెలిపారు. దాడుల క్రమంలో తమ టార్గెట్లు ఏమిటనేది కూడా గుర్తించనంత విచక్షణారహితంగా ఇజ్రాయెల్ ఇటీవలి కాలంలో వరుసగా వైమానిక ఇతరత్రా దాడులకు దిగుతోంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు బాధితులు అవుతున్నారు. ప్రత్యేకించి ఉత్తర గాజాలో ఆదివారం పలు ప్రాంతాలు గాయాలతో తల్లడిల్లుతూ , సరైన చికిత్స లేకుండా రోదిస్తూ ఉన్న పౌరులు, అనేక ప్రాంతాలలో భౌతిక కాయాలు దిక్కులేకుండా పడి ఉన్నాయి. దీనితో ఈ అమానుష యుద్ధ పరిస్థితి నుంచి తమకు విముక్తి ఎప్పుడని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ తెల్లవారుజామునే జబాలియా శరణార్థ శిబిరంపై దాడుల తరువాత భయానక పరిస్థితి ఏర్పడింది. అనేక మంది దాడులలో మృతి చెందారు. ఆకలి దప్పులు తీర్చుకోవడానికి, తలదాచుకోవడానికి ఇక్కడికి వస్తే తమకు ఇక్కడ కూడా దిక్కులేని స్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. తమతో పాటు తలదాచుకున్న వారి తలలు తెగిపడ్డాయి. మా కాళ్లు చేతులు విరిగి పడ్డామని ఓ ముసలి వ్యక్తి తెలిపారు. ఇప్పట్లో తమ బాధల నుంచి ఎప్పటికైనా విముక్తి దక్కుతుందా ? అనేది తమను కలిచివేస్తున్న ప్రశ్న అని చెప్పారు.

# హైడ్రాలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు



**హైద్రాబాద్ జై బీమ్ న్యూస్**

హైడ్రాలో డ్రైవర్లుగా పనిచేసేందుకు తెలంగాణ జిల్లాల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత హైదరాబాద్ కు చేరుకున్నారు. అవుట్సో ర్సింగ్ విధానంలో 200 డ్రైవర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల హైడ్రా నోటిఫికేషన్ జారీ చేసింది, దీంతో హైదరాబాద్‌లోని హైడ్రా సంస్థలో ప్రకటించిన డ్రైవర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉద్యోగాలు ఆధ్వర్యం లోని వివిధ విభాగాలలో 200 ఖాళీలను భర్తీ చేసేం దుకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ పోస్టులన్నీ విపత్తు నిర్వహ ణ, ప్రభుత్వ ఆస్తుల పర్య వేక్షణ వంటి విభాగాలకు చెందిన వాహనాలు నడప డానికి సంబంధించినవిగా సమాచారం. ఈ ఉద్యోగాలకు డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవిం గ్ అనుభవంతో పాటు గత సంవత్సరం స్వల్ప మార్కులతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు దూరమైన అభ్యర్థులు మాత్రమే దీనికి అర్హులుగా హైడ్రా పేర్కొంది. అందులో భాగంగా తెలం గాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికలో పేర్లు ఉన్నవారి దరఖాస్తులు మాత్రమే సిబ్బంది స్వీకరించారు. కాగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వేల సంఖ్యలో నిరుద్యోగులు హైదరాబాద్ లోని హైడ్రా కార్యాలయానికి క్యూ కట్టడం గమనార్హం.

# కామన్ టాపిక్స్ తరగతుల నిర్వహణను పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సైన్సు విభాగాల పరిశోధకుల ప్రీ - పిహెచ్ డి కోర్స్ వర్క్ లో భాగంగా, విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న కామన్ టాపిక్స్ తరగతుల నిర్వహణను రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పరిశీలించారు, ఈ తరగతులు మే నెల 15 వ తేదీనుంచి ప్రారంభమైనట్టు, మే 31 వ తేది వరకు కొనసాగుతాయని, పరిశోధకులకు రీసెర్చ్ మేట్రిక్స్, ప్లేగరిజం, టెక్నికల్ రిపోర్ట్ రైటింగ్, లేటెక్స్, ఇతర అంశాలపై నిష్ణాతులచే తరగతులు నిర్వహిస్తునట్టు విభాగ అధిపతి డాక్టర్ ఆర్. భారవి శర్మ తెలిపారు. రిజిస్ట్రార్ వెంట ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య పి.మల్లారెడ్డి, విశ్వవిద్యాలయ ప్లేగరిజం సెల్ సంచాలకులు డాక్టర్ ఎల్. పి.రాజ్ కుమార్ ఉన్నారు.



# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

**తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్**

**అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే**

**న్యూఢిల్లీ,మే19(జై భీమ్ న్యూస్):**

పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానాలోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు-..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు- భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఫుర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్హాన్ పాటియాల లోని ఖల్స కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు- ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు-కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

# ఆశ్రయమివ్వడానికి... భారత్ ధర్మసత్రం కాదు

**శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం**

**న్యూఢిల్లీ,మే19(జై భీమ్ న్యూస్) :**

ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ పక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# సమస్యల పరిష్కారం కోసం వెళితే అరెస్టులా

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్,మే19(జై భీమ్ న్యూస్):**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగర్‌కర్నూలు పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేసిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన అని నిలదీశారు. నల్లమల అడవుల నుంచి వచ్చానని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. అడవి బిడ్డల సంక్షేమం పట్ల మీకు ఉన్న ప్రేమ ఇదేనా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తమ సంక్షేమం కోసం ఐటీ-డీఏ పీవోగా ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడం తప్పా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదనే విషయాన్ని మీకు తెలపాలని రావడమే వారు చేసిన తప్పా అని అడిగారు. తమ ఆరాధ్య దైవాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తమ బాగు కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేయడం వారి తప్పా అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులు మల్లికార్జున్, పద్మ గురువయ్యతోపాటు- అమ్రాబాద్ పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన చెంచులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్,మే19(జై భీమ్ న్యూస్) :**

కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది.

# ఉగ్రవాద కదలికలపై ప్రత్యేక దృష్టి

**సిఎస్, డిజిపిలకు డిప్యూటి సిఎం లేఖ**

**అమరావతి,మే19(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు- చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆయన లేఖ రాశారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోహింగ్యాలు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టండని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీకి ఆయన లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి' అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ లేఖలో పేర్కొన్నారు.

# కాల్పుల విరమణలో అమెరికా పాత్ర శూన్యం

**పార్లమెంటరీ కమిటీకి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరణ**

**న్యూఢిల్లీ,మే19(జై భీమ్ న్యూస్):**

భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం పార్లమెంటరీ కమిటీకి చెప్పారని ఓ కథనం తెలిపింది. సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నారని మిస్రీ నొక్కిచెప్పారని పార్లమెంటరీ వర్గాలు తెలిపినట్లు- పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్ వివాదాన్ని ఆపడంలో తన పాత్ర గురించి పదే పదే ప్రస్తావించారు. ట్రంప్ వాదనలపై ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మిస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కనీసం ఏడుసార్లు కాల్పుల విరమణకు దోహదపడ్డానని బహిరంగంగా చెప్పుకున్నారు. ఈ అంశంపై భారతదేశం ఎందుకు మౌనంగా ఉందని పార్లమెంట్ ప్యానెల్‌లోని ఒక సభ్యుడు ప్రశ్నించారు. ముఖ్యంగా ట్రంప్ తన ప్రకటనలలో కశ్మీర్‌ను ప్రస్తావిస్తూనే ఉన్నారని మరో సభ్యుడు సూటిగా ప్రశ్నించారు. దీంతో భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణ ద్వైపాక్షిక నిర్ణయం అని, మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొంటూ విదేశాంగ కార్యదర్శి ఈ వాదనలను తోసిపుచ్చారని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. యుద్ధ విరమణ ఒప్పందంలో అమెరికా ఎటు-వంటి పాత్ర పోషించలేదని మిస్రీ ప్యానెల్‌కు వివరణ ఇచ్చారు. ఇంకా.. భారత్- పాకిస్థాన్ మధ్య వివాదం సంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉందని, ఇస్లామాబాద్ నుంచి ఎటు-వంటి అణ్వాయుధ దాడులకు సంబంధించిన అనుమానిత సంకేతాలు లేవని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు. కానీ.. పాకిస్థాన్ చైనా మూలాల సైనిక హార్డ్‌వేర్‌ను ఉపయోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన విక్రమ్ మిస్రీ.. 'వారు ఏమి ఉపయోగించినా పర్వాలేదు. మనము వారి వైమానిక స్థావరాలను తీవ్రంగా దెబ్బతీశాం అని చెప్పినట్లు- తెలుస్తోంది. యుద్ధ సమయంలో కోల్పోయిన భారతీయ విమానాల సంఖ్య గురించిను చెప్పేందుకు మిస్రీ నిరాకరించారు. జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ వ్యాఖ్యానించలేదు.

# కేదార్‌నాథ్‌లో హెలి అంబులెన్స్.. తృటిలో తప్పిన పెను ప్రమాదం

రిషికేశ్: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో శనివారం ఎయిర్ అంబులెన్స్ కుప్పకూలింది. ఎయిమ్స్ రిషికేశ్ హెలి అంబులెన్స్ సర్వీస్‌కు చెందిన హెలికాప్టర్ వెనుక భాగంలో దెబ్బతినడంతో కూలిపోయింది. విమానంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఎత్తైన ప్రాంతంలో వైద్య అత్యవసర సేవలో పాల్గొనేందుకు వెళ్లిన హెలికాప్టర్ వెనుక భాగంలో సాంకేతిక సమస్యల కారణంగా అత్యవసర ల్యాండింగ్ జరిగింది. ఈ క్రమంలో హెలికాప్టర్ కూలిపోయింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్ లో పైలట్, ఓ డాక్టర్, వైద్య సిబ్బంది ఒకరు ఉన్నట్లు తెలుస్తోంది. గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ఈ ప్రమాదాన్ని ధృవీకరించారు. ప్రయాణీకులందరూ సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ప్రాణనష్టాన్ని నివారించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పైలట్, ఆన్‌బోర్డ్ సిబ్బంది కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు.

# న్యూయార్క్‌లో నౌకా ప్రమాదం

అమెరికాలో మరోసారి ఘోరమైన నౌకా ప్రమాదం జరిగింది. ప్రపంచవ్యాప్త సృహద్భావ యాత్రకు బయలుదేరిన మెక్సికన్ నౌక న్యూయార్క్‌లోని బ్లూక్లిన్ బ్రిడ్జి ని ఎత్తు కావడంతో బలంగా తగిలింది. నగరంలో మధ్య నుంచి ప్రవహించే ఈస్ట్ నది పై ఈ వంతెన ఉంది.ప్రమాద ఘటనతో తీవ్రంగా గాయపడ్డ నలుగురిలో నౌకా యాన సిబ్బందిలోని ఇద్దరు మృతిచెందారు. ఇక నౌక ప్రాచీనమైన వంతెన పైకప్పుకు తగిలి గాలిలో వేలాడిన స్థితిలో ఉంది. దీనితో ఇందులోని జనం గావుకేకలు పెట్టారు. తరువాత స్థానిక సహాయ బృందం వచ్చి రక్షించింది. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ అడమ్స్ ఘటన గురించి తెలిపారు. 142 ఏండ్ల క్రితం కట్టిన ఈ బ్రిడ్జి ఇప్పుడు నౌకా తాకిడితో పెద్దగా ముప్పు లేకుండా నిలబడిందని అయితే ఇద్దరు మృతి చెందారని, 19 మందిని చికిత్సలకు తరలించారని వెల్లడించారు. చాలా ఎత్తుగా ఉండే ఈ నౌకలో ఘటన దశలో 277 మంది ఉన్నారు. కాగా మొదటి రెండు అంతస్తులు బ్రిడ్జికి తగిలి పాడయ్యాయి. ప్రమాదం ఏ విధంగా జరిగిందీ? కారణాలు ఏమిటనేది తెలియాల్సి ఉందని మేయర్ చెప్పారు. నౌక బ్రిడ్జిని ఢీకొనడం, కొంత భాగం గాలిలో తేలియాడుతూ ఉన్న దృశ్యాలు స్థానిక సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తాయి. బ్రూక్లిన్ ప్రాంతంలోని ఈ బ్రిడ్జి వద్ద నౌక అతి వేగంగా వెళ్లడంతోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటన తరువాత ఇక్కడ జలమార్గంలోనూ , రోడ్లపై కూడా చాలా సేపటి వరకూ ట్రాఫిక్ స్తంభించింది. నౌకలో తలెత్తిన సాంకేతిక లోపాలతోనే ఇది ఆగకుండా ముందుకు సాగి బ్రిడ్జికి తట్టుకుని నిలిచిందని అధికారులు తొలి దశలో నిర్ధారించారు.

# సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు



సామాజిక వ్యవహారశైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు (ంశీఙఱవ్ఎ ఝఱఅఅశ్రీ వశ్రీశ్రీ తీబ్ప్త) నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు (ంశీఙఱవ్ఎ ఝఱఅఅశ్రీ వశ్రీశ్రీ తీబ్ప్త) అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.

# థరూర్ పేరు తీసివేత రాహుల్ పనే



న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై వ్యతిరేకంగా ప్రపంచ స్థాయి దౌత్యానికి కేంద్రంతలపెట్టిన దౌత్య బృందాల వ్యవహారం వివాదాస్పదం అయింది. ఈ ప్రతినిధి బృందంలో చేరేందుకు కాంగ్రెస్ అంగీకరించింది. అయితే తమ పార్టీ తరఫున బృందంలో ఉండే సభ్యుల పేర్లను తెలిపే క్రమంలో ఎంపి శశి థరూర్ పేరు చేర్చలేదు. నలుగురు ఎంపిల పేర్లను కేంద్ర ప్రభుత్వానికిపార్టీ పంపించింది. అయితే రాహుల్ స్వయంగా పంపించిన పేర్ల జాబితాలో థరూర్ పేరు చేర్చలేదని వెల్లడైంది. ఆనంద్‌శర్మ, గౌరవ్ గగోయ్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజా బ్రార్ పేర్లతో పార్టీ జాబితా పంపించారు. అయితే ఈ జాబితాలో లేని శశి థరూర్‌ను కేంద్రం ప్రతినిధి బృందంలోకి తీసుకుంది. అంతేకాకుండా ఆయనఅఖిల పక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఆయన తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపిగా ఉన్న ఘనత వహించారు . కాగా సీనియర్ ఎంపి థరూర్ పేరు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎంపిల జాబితాను పంపించడాన్ని బిజెపి తప్పుపట్టింది. పలు విధాలుగా ఈ పేర్ల వ్యవహారం ప్రశ్నార్థకంగా ఉందని బిజెపి అధికార ప్రతినిధి అమిత్ మాలవ్యా స్పందించారు. శశి థరూర్ ప్రముఖ వక్త. ఆయన సందర్భోచిత సమయస్ఫూర్తి, ఏ దేశం వెళ్లినా అక్కడి భాషల్లో కూడా మాట్లాడగలిగే సత్తా సంతరించుకుని ఉన్న సీనియర్ ఎంపి అని పార్టీ ఐటి ఇన్‌చార్జి అయిన మాలవ్యా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి రాహుల్ గాంధీ కావాలనే థరూర్ పేరు పక్కకు పెట్టారని, ఎందుకు ఇదంతా ? ఇది రాహుల్ అభద్రతా భావమా? లేక థరూర్ పట్ల ఈర్షనా, లేదా హై కమాండ్‌ను తనను కాదని ఎదిగిపోయే వారిని సహించలేని అసహనమా అని ప్రశ్నించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# బంగ్లా ఆంక్షలకు ప్రతి ఆంక్షలు

భారత-బంగ్లాదేశ్ మధ్య వైరం ముదురుతోంది. ఆ దేశం నుంచి దిగుమతయ్యే రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువుల దిగుమతులను భూమార్గం ద్వారా కాకుండా కోల్‌కతా లేదా ముంబై సమీపంలోని నవసేనా రేవుల ద్వారా మాత్రమే అనుమతిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత నూలు, బియ్యం దిగుమతులతో పాటు అనేక వస్తువులపై బంగ్లాదేశ్ ఇటీవల ఇదే తరహా ఆంక్షలు విధించింది. ఎవరైనా భారత ఎగుమతిదారు భూమార్గం ద్వారా బంగ్లాదేశ్‌కు సరుకులు ఎగుమతి చేయాలంటే ప్రతి కిలోమీటరుకు టన్నుకు 1.8 టాకాల చొప్పున ప్రత్యేక ఫీజు విధించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లా దిగుమతులపై ఈ ఆంక్షలు విధించింది. ఈ నిషేధం ప్రభావం మన దేశానికి బంగ్లాదేశ్ చేసే 42 శాతం (77 కోట్ల డాలర్లు) ఎగుమతులపై ఉంటుందని అంచనా. నిషేధం ప్రభావం ఈశాన్య రాష్ట్రాలు, దేశంలో ఇతర ప్రాంతాల్లో రెడీమేడ్ దుస్తులు తయారు చేసే దేశీయ ఎంఎసఎంఈలకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. నిజానికి బంగ్లాదేశ్ చౌకగా చైనా నుంచి వస్త్రాలు దిగుమతి చేసుకుని వాటిని దుస్తులుగా మార్చి మన దేశానికి జీరో డ్యూటీతో ఎగుమతి చేస్తోంది. దీనికి చెక్ పెట్టాలని దేశీయ పరిశ్రమ ముఖ్యంగా ఎంఎసఎంఈలు ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 'మేము ఎప్పటి నుంచో దీని గురించి అడుగుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం దేశీయ పరిశ్రమకు ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం' అని దుస్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) జాతీయ వైస్ చైర్మన్ ఏ శక్తివేల్ అన్నారు. ఈ పరస్పర ఆంక్షలతో బంగ్లాదేశ్ అధికంగా నష్టపోతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ దేశ ప్రధాన ఎగుమతులైన దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను భూమార్గం ద్వారా కోల్‌కతా, లేదా ముంబైకి తరలించి విదేశాలకు ఎగువుమతి చేసేది. దీంతో ఈ రేవులు బంగ్లాదేశ్ సరుకులతో నిండిపోయి తమ సరుకులు నిల్వ చేసేందుకు కనీసం చోటు కూడా దొరకడం లేదని భారత ఎగమతిదారులు ఎప్పటి నుంచో ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని పడగొట్టి మహ్మద్ యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టాక అక్కడ భారత వ్యతిరేకత ప్రబలిపోయింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై ఆర్థిక యుద్ధాన్ని తీవ్రం చేస్తోంది.



## అప్పుల ఊబిలో జెన్‌కో

రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్‌కో) అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బొగ్గు అందించే సంస్థలకు, సరఫరా చేసే కంపెనీలకు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకుంది. జెన్‌కో నుంచి విద్యుత్‌ను వాడుకుంటున్న డిస్కంలు నిధులను మాత్రం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో అప్పులతోనే సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడుతోందని అధికారులు చెబుతున్నారు. సుమారు రూ.30 వేల కోట్ల వరకు జెన్‌కో అప్పుల్లో ఉంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. విజయవాడలోని నార్లా తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్), నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్‌డిఎస్‌టిపిపి), కడపలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్(ఆర్‌టిపిపి) ఉన్నాయి. వీటికి తెలంగాణలోని సింగరేణి, ఒడిశాలోని మహానది బొగ్గు గనుల నుంచి బొగ్గు రావాలి. రైల్వే లైన్ల ద్వారా, షిప్‌ల ద్వారా గానీ బొగ్గు చేరుతోంది. ఈ సరఫరా చేసే కంపెనీలకు జెన్‌కో వేల కోట్లలో బకాయిలు ఉంది. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో బకాయిలు పెట్టలేదని అధికారులు చెబుతున్నారు. కోల్ కంపెనీలతో పాటు గనుల నుంచి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు కూడా పెద్ద మొత్తంలో బకాయి పడింది. దీంతో ప్లాంట్లకు చేరాల్సిన బొగ్గు ఆలస్యమవుతోంది. నెల్లూరులోని కృష్ణపట్నం పోర్ట్ నుంచి ఆర్‌టిపిపికి సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు సుమారు రూ.200కోట్ల వరకు జెన్‌కో బకాయి పడి ఉంది. ఈ బకాయి పేరుకుపోవడంతో ఆ కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆర్‌టిపిపికి సరఫరా తగ్గడంతో ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. ఎన్‌టిటిపిఎస్‌లో 10 రోజులకు, ఎస్‌డిఎస్‌టిపిఎస్‌లో 6 రోజులకు సరిపడ బొగ్గు ఉంది.ఆర్‌టిపిపిలో ఒక్క రోజుకు కూడా సరిపోయే బొగ్గు లేకపోవడం గమనార్హం. ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయి. 210 యూనిట్లు 5తో పాటు 600 యూనిట్ ఒకటి ఉంది.ఒక రోజుకు 28,500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఇక్కడ అవసరం. కానీ అక్కడ కేవలం 17,109 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. గనుల నుంచి వచ్చిన బొగ్గును కోల్ స్టోరేజ్‌లో ఉంచి ప్లాంట్లలో వాడతారు. కానీ బొగ్గు లేకపోవడంతో వచ్చింది వచ్చినట్లే నేరుగా ఉపయోగిస్తున్నారు. ప్లాంట్ అధికారులు మాత్రం రైల్వే ర్యాకులు వస్తున్నాయని, బొగ్గు పరిస్థితి మెరుగుపడుతుందని చెబుతున్నారు. కొరత వల్ల ప్లాంట్‌లో ఉత్పత్తి కూడా తగ్గింది. ప్లాంట్ సామర్థ్యం 1650 మెగావాట్లు కాగా శనివారం 900 మెగావాట్ల ఉత్పత్తే వచ్చినట్లు సమాచారం.


## త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు




మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. ''రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్‌బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..

గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఇటీవల లక్ష రూపాయలు దాటిన గోల్డ్ ధర.. ప్రస్తుతం దిగి వచ్చింది. మీరు బంగారం కొనాలని చూస్తే మే 19వ తేదీన బంగారం ధరల గురించి తెలుసుకోండి. సోమవారం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పు లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా దేశీయంగా 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 87,190 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 95,120 రూపాయల వద్ద కొనసాగుతుంది. అలాగే వెండి ధర విషయానికొస్తే 96,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ87,190 ఉండగా, 24 క్యారెట్ల తులం ధర రూ.95,120 వద్ద ఉంది. ఇక ఢిల్లీ ధర విషయానికొస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,340 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,270 ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 87,190 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,120 ఉంది.గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. ప్రజలు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా స్టాక్ మార్కెట్ వంటి ఎంపికలను ఇష్టపడతారు ఎందుకంటే వాతావరణం బాగున్నప్పుడు, ప్రజలు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. దీనితో పాటు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి నెలకొంటుందనే ఆశ, భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ముగిసిన వార్త కూడా బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. అంతేకాకుండా, డాలర్ ధర పెరుగుదల, స్టాక్ మార్కెట్ పెరుగుదల కూడా బంగారం మెరుపును తగ్గించాయి. అయితే, కొన్ని రోజుల క్షీణత తర్వాత, ఆ ధోరణి మళ్ళీ పెరుగుతోంది.



## యూకే కుబేరుల జాబితాలో హిందుజా హవా..

పారిశ్రామికవేత్త గోపీచంద్ హిందుజా నేతృత్వంలోని హిందుజా కుటుంబం మరోసారి సత్తా చాటింది. తాజాగా విడుదలైన 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025'లో ఈ కుటుంబం అగ్రస్థానంలో నిలిచింది. దీంతో బ్రిటన్ అత్యంత ధనవంతుల జాబితాలో హిందుజా గ్రూప్ వరుసగా నాలుగో ఏడాది తమ స్థానాన్ని నిలబెట్టుకుంది. వీరి సంపద విలువ 35.3 బిలియన్ పౌండ్లుగా ఉంది. 110 ఏళ్ల చరిత్ర కలిగిన హిందుజా గ్రూప్ ఆర్థికం, రవాణా, వైద్య రంగాల్లో 38 దేశాలకు విస్తరించి, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది. అదే సమయంలో దాతృత్వ కార్యక్రమాల్లోనూ తమ ఉనికిని చాటుతోంది. 110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. 'సండే టైమ్స్' ప్రచురించే ఈ ప్రతిష్ఠాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. "హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది" అని 'టైమ్స్' పేర్కొంది.గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న 'గ్రీన్' మార్పును సూచిస్తోంది."మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం" అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ చైర్మన్ ధీరజ్ హిందుజా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది. హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకులు పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు.



## ఇండియాతో అన్ని వివాదాలపై చర్చిస్తాం

అన్ని వివాదాలపై త్వరలోనే ఇండియాతో చర్చలు కొనసాగిస్తామని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ అధినేత యూనిస్ ఖాన్ అన్నారు. ఇటీవల రెండు దేశాలు భూమార్గం ద్వారా జరిగే ఎగుమతులు, దిగుమతులపై ఆంక్షలు విధించుకున్నాయి. షేక్ హాసినా సర్కార్ పడిపోయిన తర్వాత యూనిస్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం.. భారత్ కు ప్రతికూలంగా వ్యవహరిస్తుంది. ఈక్రమంలో ఆదేశానికి భారత్ నుంచి భూమార్గాన జరిగే దిగుమతులపై అదనంగా 10శాతం పన్ను విధిస్తామని, కేవలం ఇండియా దిగుమతులు రేవుల ద్వారానే తమ దేశంలోకి రావాలని మెలికే పెట్టింది.దీంతో ఆగ్రహించిన భారత్..ఆదేశానికి ఇటీవల కౌంటర్ ఇచ్చింది. బంగ్లా వ్యాపారులు కూడా కోల్‌కతా లేదా ముంబై ఓడరేవుల నుంచే భారత్‌కు ఆ దేశ దిగుమతులు రావాలని, లేకుంటే అదే స్థాయిలో పన్ను చెల్లించాలని పేర్కొంది. ఈక్రమంలో భారత్ చర్యలపై ఆదేశ ప్రభుత్వాధినేత స్పందించి..ఇండియాతో చర్చల ద్వారా వాణిజ్య వివాదాలను పరిష్కరించుకుంటామని తెలిపారు.

# ట్రావిస్ హెడ్ కరోనా పాజిటివ్!

ట్రావిస్ హెడ్ కరోనా బారిన పడటంతో ాా=ఎ కు ఊహించని షాక్ తగిలింది. హెడ్ మ్యాచ్‌కు అందుబాటులో లేకపోవడంతో ఓపెనింగ్ కాంబినేషన్ మార్చాల్సి వచ్చింది. ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా తీసుకురావడం ఇప్పుడు ప్రధాన ఎంపికగా కనిపిస్తోంది. కమిందు మెండిస్ లేదా అథర్వ తైడేకు అవకాశం రావచ్చు కానీ జట్టు సమతుల్యతకు ఇది సవాలుగా మారవచ్చు. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ాా=ఎ) జట్టు ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుండి తప్పుకోవడంతో తమ గౌరవాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా మిగిలిన మ్యాచ్‌లను ఆడుతోంది. ఈ నేపథ్యంలో వారు లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనున్న మ్యాచ్‌కు ముందు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. జట్టుకు కీలకమైన ఆస్ట్రేలియన్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కోవిడ్-19 బారిన పడటంతో భారత్‌కు సమయానికి రాలేకపోయాడు. ఈ విషయాన్ని ాా=ఎ కోచ్ డేనియల్ వెట్టోరి అధికారికంగా ధృవీకరించారు. ట్రావిస్ హెడ్ సోమవారం ఉదయం భారత్‌కు చేరుకున్నప్పటికీ, మ్యాచ్‌కు హాజరయ్యే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అతను ఆరోగ్యంగా ఎలా ఉన్నాడో అంచనా వేయాల్సి ఉంటుందని కోచ్ పేర్కొన్నారు. ఇప్పటికే నిరాశపరిచే ప్రదర్శనతో ాా=ఎ ఐపీఎల్ 2025 నుంచి నిష్క్రమించిన నేపథ్యం లో హెడ్ గైర్హాజరైతే జట్టుకు మరో పెద్ద దెబ్బే అని చెప్పవచ్చు. గత సీజన్‌లో ాా=ఎను ఫైనల్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించిన హెడ్, ఈ సీజన్‌లో తన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. అతను ఇప్పటి వరకూ కేవలం 281 పరుగులు మాత్రమే సాధించగలిగాడు. ఖ్రూా మధ్యలో భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తతల కారణంగా టోర్నీ నిలిపివేయడంతో హెడ్ స్వదేశానికి వెళ్లి, అక్కడ కోవిడ్-19 బారిన పడ్డాడు. ఇది అతని తిరిగివచ్చే ప్రయాణాన్ని ఆలస్యం చేసింది. ట్రావిస్ హెడ్ మ్యాచ్‌కు అందుబాటులో లేనందున,



ాా=ఎ తమ ఓపెనింగ్ కాంబినేషన్‌లో మార్పులు చేయాల్సి వచ్చింది. ప్రధానంగా, అభిషేక్ శర్మకు కొత్త ఓపెనింగ్ భాగస్వామిని ఎంపిక చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ సందర్భంలో ఇషాన్ కిషన్‌ను తిరిగి ఓపెనర్‌గా తీసుకురావడం సరైన ఎంపికగా కనిపిస్తోంది. ఈ సీజన్‌లో హెడ్-అభిషేక్ కాంబినేషన్ ఉన్నందున ఇషాన్ 3వ స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. అయితే, ముంబయి ఇండియన్స్ తరఫున, అంతర్జాతీయ స్థాయిలో ఓపెనర్‌గా బాగా రాణించిన అతడు, ఇప్పుడు తన సహజ స్థానంలో తిరిగి బ్యాటింగ్ చేయనున్నాడు.

## చరిత్ర సృష్టించిన గుజరాత్ ఓపెనింగ్ పెయిర్!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఢిల్లీపై 10 వికెట్లతో అద్భుత విజయం సాధించింది. గిల్ (93లి) - సుదర్శన్ (108లి) జోడీఈ సీజన్లో 839 పరుగులతో చరిత్రలో నిలిచింది. ఈ గెలుపుతో గుజరాత్ ప్లేఆఫ్స్‌కు అర్హత పొందగా, =జదీ, పంజాబ్ జట్లకూ లాభమైంది. రాహుల్ సెంచరీతో ఢిల్లీ స్కోరు 199 అయినా గుజరాత్ బ్యాటింగ్ ముందు అది చిన్నదిగా మారింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ అదిరిపోయే విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పై 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ ప్లేఆఫ్స్‌కు అర్హత పొందడమే కాక, మరోవైపు ఆ మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్-సాయి సుదర్శన్ చరిత్ర సృష్టించారు. సుదర్శన్ అజేయంగా 108 పరుగులు చేయగా, కెప్టెన్ గిల్ 93 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఢిల్లీ నిర్దేశించిన 200 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ ఒక ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో గుజరాత్ టీమ్ మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. మ్యాచ్ జరగాల్సిన రోజు వర్షం కారణంగా వాయిదా పడగా, విరామం తర్వాత టోర్నమెంట్ తిరిగి ప్రారంభమైంది. గత వారం భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన ఉద్రిక్తతల కారణంగా టోర్నీ నిలిపివేయబడింది. కాల్పుల విరమణ అనంతరం అధికారుల నిర్ణయం మేరకు టోర్నమెంట్ కొనసాగింది. ఈ గెలుపుతో గుజరాత్ మాత్రమే కాదు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), పంజాబ్ కింగ్స్ కూడా ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చాయి. ఈ రెండు జట్లు రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తమ మ్యాచ్‌లను గెలిచిన నేపథ్యంలో గుజరాత్ విజయం వారికి కూడా లాభంగా మారింది. ఇక గిల్-సుదర్శన్ జంట 2025 ఐపీఎల్ సీజన్‌లో 800కి పైగా పరుగులు చేసిన తొలి భారతీయ జంటగా చరిత్రలో నిలిచారు. ఈ జోడీ మొత్తం 839 పరుగులు సాధించగా, ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ భారత జంట చేసిన అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. గతంలో 2021లో ధావన్-పృథ్వీ షా జోడీ 744 పరుగులు చేయగా, 2020లో ఖూ రాహుల్-మయాంక్ అగర్వాల్ జంట 671 పరుగులు చేశారు. ఢిల్లీ ఫిరోజ్ షా కోట్లా మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సుదర్శన్, తన రెండో సెంచరీ నమోదు చేశాడు. గిల్, సుదర్శన్ ఇద్దరూ కలిసి బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై ధాటిగా ఆడి ఢిల్లీపై ఒత్తిడిని పెంచారు. గిల్ 13వ ఓవర్‌లో శ్రీలంక బౌలర్ దుష్మంత చమీరాపై దాడి ప్రారంభించగా, సుదర్శన్ కూడా తన సెంచరీని పూర్తి చేసి చివర్లో సిక్సర్‌తో మ్యాచ్ ముగించాడు. ఇదే సమయంలో గుజరాత్ ఐపీఎల్ 2022లో తన తొలి సీజన్‌లోనే టైటిల్ గెలిచిన జట్టుగా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 10 జట్ల పట్టికలో మళ్లీ అగ్రస్థానానికి చేరుకుంది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కెఎల్ రాహుల్ అద్భుతంగా ఆడి తన ఐపీఎల్ కెరీర్‌లో 5వ సెంచరీను నమోదు చేశాడు. ఆయన 14 ఫోర్లు, 4 సిక్సర్లతో 112 పరుగులు చేసి ఢిల్లీ స్కోర్‌ను 199/3కి చేర్చాడు. అయితే ఈ స్కోర్ కూడా గుజరాత్ బ్యాటింగ్ దూకుడుకు సరిపోలేదు.



## ఆసియా కప్ 2025పై కీలక నిర్ణయం తీసుకున్న బీసీసీఐ!



2025 ఆసియా కప్‌లో భారత్ పాల్గొనకపోవడానికి బీసీసీఐ ఆలోచిస్తోంది. భారత్-పాకిస్థాన్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతినడం, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ ఏసీసీ అధ్యక్షుడిగా ఉండటం ఇందుకు కారణాలు. భారత్ తప్పుకుంటే ఆసియా కప్‌కు స్పాన్సర్లు, డిమాండ్ తగ్గుతాయి. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్ బోర్డును ఇరుకున పెడుతుంది. ఈ ఏడాది ఆసియా కప్ మన దేశంలోనే జరగాల్సి ఉంది. ఆసియా కప్ అంటే ప్రధానంగా టీమిండియా, పాకిస్థాన్ మధ్యే పోటీ ఉంటుంది. ఈ రెండు టీమ్స్ ఆసియాలో స్ట్రాంగ్ టీమ్స్. అయితే ఇప్పుడు భారత్ పాక్ మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతినడంతో.. బీసీసీఐ ఆసియా కప్ 2025పై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025కు దూరంగా ఉండాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అదేంటి.. పాకిస్థాన్‌తో గొడవ అయితే.. వాళ్లను వద్దని మిగతా దేశాలతో టీమిండియా ఆడొచ్చు కదా అని అనుకోవచ్చు. అది నిజమే. కానీ, ప్రస్తుతం ఏసీసీ (ఏసియా క్రికెట్ కౌన్సిల్) అధ్యక్షుడిగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ నఖ్వీ ఉన్నాడు. గతంలో ఏసీసీ ఛైర్మన్‌గా ఉన్న జై షా ఐసీసీ ఛైర్మన్‌గా వెళ్లడంతో ఆ పోస్ట్ ఖాళీ అయింది.ప్రస్తుతం ఏసీసీ ఛైర్మన్‌గా నఖ్వీ కొనసాగుతున్నాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ ఆధ్వర్యంలో జరగనున్న ఆసియా కప్ 2025లో భారత్ పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. పైగా ఆసియా కప్‌కు ఎక్కువగా భారత్ నుంచే స్పాన్సర్లు ఉంటారు. ఎందుకంటే టీమిండియా ఆడుతుంది కాబట్టి. ఈ ఆసియా కప్‌తో ఇండియా కంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డులకే ఎక్కువ లాభం వస్తుంది. బీసీసీఐకి ఆసియా కప్ నుంచి వచ్చేది పెద్దగా ఏం ఉండదు. అందుకే టీమిండియా ఆసియా కప్ నుంచి తప్పుకుంటే.. ఆసియా కప్‌కు డిమాండ్ ఉండదు, స్పాన్సర్లు కూడా ఆసక్తి చూపించరు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ నఖ్వీకి ఆసియా కప్ నిర్వహించడం అంత తేలికైన విషయం కాదు. అందుకే పీసీబీని ఇరుకున పెట్టేందుకు బీసీసీఐ ఆసియా కప్ 2025కు దూరంగా ఉండాలని భావిస్తోంది. మరి దీనిపై బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన చేయకపోయినప్పటికీ.. ఆసియా కప్‌లో ఇండియా, లేదా పాకిస్థాన్‌లో ఏదో ఒక దేశం మాత్రం కచ్చితంగా దూరం అయ్యే ఛాన్సులు మెండుగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య జరిగిన దాడులు అందుకు కారణంగా నిలుస్తున్నాయి. మరి చూడాలి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో. టీమిండియా ఆసియా కప్‌కు దూరం అయి.. ఒక వేళ పీసీబీ ఆసియా కప్ టోర్నీ నిర్వహించాలని అనుకున్న ఆ మ్యాచ్‌లో ఇండియాలో అయితే అస్సలు జరగవు.



## మద్యం ముట్టుకోని ఇంగ్లాండ్ వరల్డ్ కప్ విన్నర్!

ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన హామ్‌స్ట్రింగ్ గాయం నుంచి కోలుకోవడానికి మద్యం మానేశాడు. గాయం కారణంగా ఆటకు దూరమైన స్టోక్స్, జనవరి 2 నుంచి ఒక్క పానీయం కూడా తాగలేదని తెలిపాడు. తన జీవనశైలిలో మార్పులు తీసుకురావడమే కాదు, 'క్లీన్‌కో' అనే జీరో ఆల్కహాల్ బ్రాండ్‌తో భాగస్వామ్యాన్ని ప్రకటించాడు. జింబాబ్వేతో జరగబోయే మ్యాచ్‌లో స్టోక్స్ మళ్లీ జట్టులోకి వస్తూ యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలుస్తున్నాడు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన హామ్‌స్ట్రింగ్ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి తీసుకున్న నిర్ణయాలు, జీవితంలో చేసిన మార్పులు ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్నాయి. ఇటీవలే మద్యం సేవించడం మానేసిన స్టోక్స్, తన గాయాన్ని త్వరగా నయం చేసుకోవాలన్న లక్ష్యంతో ఈ మార్పు చేశాడు. అతని మాటల్లో చెప్పాలంటే "ఈ సంవత్సరం ప్రారంభంలో తాగుడు మానేశాను. తాగకుండా ఉండటం వల్ల నా గాయం త్వరగా నయం అవుతుందని ఆశిస్తున్నాను." న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్ట్ సమయంలో 33 ఏళ్ల స్టోక్స్ తన ఎడమ హామ్‌స్ట్రింగ్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ గాయం కారణంగా అతను చాలా కాలంగా ఆటకు దూరంగా ఉన్నాడు. స్టోక్స్ 'అన్‌టాఫ్డ్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, "నా మొదటి పెద్ద గాయం తర్వాత చాలా షాక్ అయ్యాను. ఆ గాయం ఎలా జరిగిందా అని ఆలోచించాను. మేము నాలుగు లేదా ఐదు రాత్రుల క్రితం కొంచెం మద్యం సేవించాము, అది కూడా కారణమా అని నా మనస్సులో సందేహం వచ్చింది. అప్పుడే నేను నా జీవనశైలిలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పాడు. గత సంవత్సరం 'ది హండ్రెడ్' టోర్నమెంట్‌లో స్టోక్స్ తొడ కండరాలకు గాయం అయ్యింది. తర్వాత న్యూజిలాండ్ పర్యటనలో మళ్ళీ గాయపడ్డాడు. "నేను ఎప్పటికీ పూర్తిగా మద్యం తాగలేనని అనుకుంటున్నాను. కానీ జనవరి 2 నుంచి ఒక్క పానీయం కూడా తాగలేదు. నేను నాలో నాకే ఇలా అనిపించింది. 'నా గాయం పూర్తిగా నయం అయ్యే వరకు, తిరిగి మైదానంలో అడుగుపెట్టే వరకు మద్యం తాగకూడదు'," అని స్టోక్స్ వివరించాడు. ఈ ఆత్మ నియంత్రణకు నిదర్శనంగా, ఇటీవలే అతను 'క్లీన్‌కో' అనే జీరో ఆల్కహాల్ స్పిరిట్స్ కంపెనీతో భాగస్వామ్యం ప్రకటించాడు. ఈ సంస్థలో అతను "పెట్టుబడిదారు, బ్రాండ్ భాగస్వామి"గా బాధ్యతలు స్వీకరించాడు. స్టోక్స్ తీసుకున్న ఈ నిర్ణయం కేవలం ఆటను మెరుగుపరచడమే కాదు, ఆయన వ్యక్తిత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. గురువారం ట్రెంట్ బ్రిడ్జ్‌లో జింబాబ్వేతో జరిగే ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో స్టోక్స్ మళ్లీ జట్టులోకి అడుగుపెట్టనున్నాడు. గాయం తర్వాత బలంగా తిరిగి రావడానికి అతను తీసుకున్న ఈ చర్యలు యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలుస్తున్నాయి. మద్యం వదిలేసి దృఢమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్న స్టోక్స్, తన ఆటతోనే కాదు, జీవిత విధానంతోనూ అందరికీ ఆదర్శంగా మారాడు.

## ప్లే ఆఫ్స్‌కు గుజరాత్

ఐపిఎల్‌లో గుజరాత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఢిల్లీపై ఏకంగా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (100), శుభ్‌మన్ గిల్ (93) తమ ఫామ్‌ను కొనసాగిస్తూ గుజరాత్‌కు ఘన విజయాన్ని అందించారు. ఈ ఓటమితో ఢిల్లీ తన ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆదివారం తలపడ్డాయి. టాస్ గెలిచిన గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బ్యాటింగ్‌కు దిగింది. డుప్లెసిస్(5) త్వరగానే ఔటైనా మిగిలిన బ్యాటర్లు సమయోచితంగా రాణించారు. కెఎల్ రాహుల్ (112 నాటౌట్) సెంచరీ చేశాడు. రాహుల్‌తో అభిషేక్ పోరెల్ (30), అక్షర్ పటేల్ (25) కీలక భాగస్వామ్యాలు నెలకొల్పారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (21) కూడా వేగంగా పరుగులు చేశాడు. దీంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, అర్షద్ ఖాన్, సాయి కిశోర్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ సునాయాసంగా ఛేజింగ్‌ను పూర్తి చేసింది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (108 నాటౌట్), శుభ్‌మన్ గిల్ (93 నాటౌట్) మరోసారి చెలరేగారు. ఢిల్లీ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా సునాయాసంగా పరుగులు చేశారు. ఢిల్లీ ఓపెనర్ సాయి సుదర్శన్ తన ఫామ్ కొనసాగిస్తూ మరో సెంచరీ చేశాడు. మరో ఎండ్‌లో గిల్ కూడా అద్భుతంగా ఆడాడు. దీంతో ఢిల్లీ నిర్దేశించిన లక్ష్యాన్ని గుజరాత్ 19 ఓవర్లలోనే పూర్తి చేసింది. ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది.



# రైతు పొలంలో రూ.35 వేల కోట్లు

**విలువ చేసే బంగారం..!**

ఫ్రాన్స్‌లోని ఓ రైతు రాత్రికి రాత్రే కోటీశ్వరుడయ్యే అదృష్టం తలుపుతట్టినా, ప్రభుత్వ నిబంధనలు ఆయన ఆనందాన్ని ఆవిరి చేశాయి. తన పొలంలో సాధారణ పరిశీలన చేస్తుండగా, ఊహించని విధంగా భారీ బంగారు నిక్షేపాలు బయటపడటంతో ఆ రైతు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. అయితే, ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే ఫ్రెంచ్ ప్రభుత్వం రంగంలోకి దిగి, తదుపరి కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసింది. మధ్య ఫ్రాన్స్‌లోని ఆవెర్న్ ప్రాంతానికి చెందిన 52 ఏళ్ల రైతు మైఖేల్ డూపాంట్, రోజూ మాదిరిగానే తన వ్యవసాయ భూములను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో పొలం పక్కనే ఉన్న వాగులో ఏదో మెరుస్తున్న వస్తువు ఆయన కంటపడింది. "నేను రోజూలాగే నా పొలాన్ని చూసుకుంటున్నాను. అప్పుడు పక్కనే ఉన్న వాగులో బురదలో ఏదో మెరుపు కనిపించింది. కొంచెం లోతుగా తవ్వగానే, నా చేతిలో ఉన్నది చూసి నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను," అని మైఖేల్ డూపాంట్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు డైలీ గెలాక్సీ పత్రిక పేర్కొంది. ఆయన చేతికి చిక్కినవి స్వచ్ఛమైన బంగారు గడ్డలు కావడంతో ఈ వార్త వేగంగా వ్యాపించింది. ఈ ఆకస్మిక ఆవిష్కరణ గురించి తెలియగానే నిపుణులు, అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఆ భూమిలో 150 టన్నులకు పైగా బంగారం ఉండవచ్చని, దీని విలువ సుమారు 4 బిలియన్ యూరోలు (దాదాపు రూ.35 వేల కోట్లకు పైగా) ఉంటుందని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో బంగారం దొరకడం అనుభవజ్ఞులైన జియాలజిస్టులను సైతం ఆశ్చర్యానికి గురిచేసిందని డైలీ గెలాక్సీ తెలిపింది. అయితే, మైఖేల్ డూపాంట్ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని, ఫ్రాన్స్ సహజ వనరుల చట్టాల ప్రకారం తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలాంటి తవ్వకాలు లేదా వెలికితీత పనులు చేపట్టరాదని ఆదేశించారు. పర్యావరణంపై ప్రభావం, చట్టపరమైన చిక్కులపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## ఒక్కరు కాదు ముగ్గురు !



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కలయికలో సన్ పిక్చర్స్ నిర్మించబోయే ప్యాన్ ఇండియా మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. ఈ వేసవిలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేలా ప్లానింగ్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం బన్నీ గెటప్ కు సంబంధించిన విఎఎక్స్ ఎలా ఉండాలనే దాని మీద విదేశీ నిపుణుల బృందంతో కలిసి వర్క్ షాప్ చేస్తున్న అట్లీ టీమ్ వాటి గురించిన మైండ్ బ్లోయింగ్ డీటెయిల్స్ బయటికి రాకుండా జాగ్రత్త పడుతోంది. అయితే కొన్ని లీక్స్ వచ్చేస్తున్నాయి. వాటిలో ప్రధానమైంది అల్లు అర్జున్ ఇందులో ట్రిపుల్ రోల్ చేయబోతున్నాడనేది టాక్. ఇంకో ట్విస్ట్ ఏంటంటే ఒక పాత్ర పూర్తి యానిమేషన్ లో ఉంటుందట. మిగిలిన రెండింట్లో ఒకటి హీరో కాగా మరొకటి విలన్. ఇప్పటిదాకా ఇలాంటి ప్రయోగం ఏ ఇండియన్ హీరో చేయలేదు. చిన్న సీన్లు లేదా ఎపిసోడ్లలో కనిపించడం మాములే కానీ ఫుల్ లెన్త్ సినిమాలో చేసిన దాఖలాలు లేవు. ఒకదానితో మరొకటి సంబంధం లేకుండా ట్రీట్ మెంట్ డిఫరెంట్ గా ఉంటుందని, అవెంజర్స్, డ్యూన్ తరహాలో ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని అంటున్నారు. హాలీవుడ్ స్టాండర్డ్ కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా అట్లీ రాసుకున్నారని సమాచారం. తెరకెక్కించడం కూడా అదే స్థాయిలో ఉండబోతోందట. అల్లు అర్జున్ కెరీర్ లోనే తొలి సైన్స్ ఫిక్షన్ మూవీగా బడ్జెట్ పరంగా ఎలాంటి రాజీ ఉండబోవడం లేదని చెన్నై టాక్.

## యమదొంగ లెక్క ఎందుకు తప్పింది



రీ రిలీజుల ట్రెండ్ ఎప్పటికప్పుడు అయిపోయింది అనుకున్నప్పుడంతా ఏదో ఒక సినిమా భారీ వసూళ్లు రాబట్టడం, మళ్ళీ ఇంకొన్ని క్యూ కట్టడం పరిపాటిగా మారిపోయింది. దీంతో ఈ ధోరణిని ఎలా అనాలసిస్ చేసుకోవాలో అర్థం కాక బయ్యర్లు తలలు పట్టుకుంటున్నారు. నిన్నటి నుంచి థియేటర్లలో అడుగు పెట్టిన యమదొంగకు ఆశించిన స్థాయిలో భారీ స్పందన లేకపోవడం చూసి ఎగ్జిబిటర్లు ఆశ్చర్యపోతున్నారు. పలు చోట్ల హౌస్ ఫుల్స్ కనిపించినప్పటికీ అన్ని సెంటర్లలో ఒకే తరహా స్పందన లేదు. మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కాకుండా రెండు రోజుల ముందే విడుదల చేయడం కలిసి రాలేదు. ఆర్ఆర్ఆర్ లాంటి ఇంటర్నేషనల్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన రాజమౌళి దర్శకుడు. దేవర లాంటి రికార్డులు బద్దలు కొట్టిన జూనియర్ ఎన్టీఆర్ చేసిన మూవీ, వీటికి తోడు కీరవాణి సూపర్ హిట్ పాటలు. ఇవి చాలు అభిమానులు సెలెబ్రేట్ చేసుకోవడానికి. కానీ యమదొంగకు రెస్పాన్స్ తగ్గిన విషయంలో పలు కారణాలు కనిపిస్తున్నాయి. జక్కన్న ఫిల్మోగ్రఫీలో యమదొంగ టాప్ 5 లో లేదు. బాహుబలి, మగధీర, విక్రమార్కుడు, ఛత్రపతి, సింహాద్రి తర్వాతే మూవీ లవర్స్ దీనికి చోటిస్తారు. పైగా శాటిలైట్ ఛానల్స్ లో చాలాసార్లు ప్రసారం కాగా యూట్యూబ్ లో 4ని క్లారిటీతో ఉచితంగా అందుబాటులో ఉంది. గమనించాల్సిన పాయింట్ మరొకటి ఉంది. ఇటీవలే జగదేకవీరుడు అతిలోకసుందరిని వింటేజ్ సినీ ప్రియులు థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేశారు. దాని స్థాయికి తగ్గ కలెక్షన్లు వచ్చాయి.

## స్టార్ సినిమాను తొక్కేసిన చిన్నసినిమా

సూర్య.. తమిళంలో టాప్ స్టార్లలో ఒకడు. కార్తీక్ సుబ్బరాజ్‌కు దర్శకుడిగా మంచి స్థాయే ఉంది. పూజా హెగ్డే, జోజు జార్జ్, నాజర్.. ఇలా పెద్ద కాస్టింగ్ తోడై భారీ బడ్జెట్లో తెరకెక్కిన చిత్రం.. రెట్రో. చాలా ఏళ్లుగా సరైన విజయం లేక ఇబ్బంది పడుతున్న సూర్యకు ఇది పెద్ద బ్రేక్ ఇస్తుందనే అంచనాలు ఏర్పడ్డాయి విడుదలకు ముందు. రిలీజ్ రోజు ఈ సినిమాను తమిళ మీడియా, సూర్య ఫ్యాన్స్ ఆకాశానెత్తేశారు. కల్ట్ మూవీగా ప్రచారం చేశారు. కానీ తెలుగు ప్రేక్షకులు 'రెట్రో' సినిమా చూసి తలలు పట్టుకున్నారు. అసలు ఈ సినిమా కథేంటో.. హీరో పాత్రేంటో అర్థం కాక.. ఏమాత్రం ఎంగేజ్ చేయని సన్నివేశాలతో విసుగెత్తిపోయి థియేటర్ల నుంచి బయటికి వచ్చారు. కానీ తమిళ జనాలు మాత్రం ఈ సినిమా గురించి తొలి వీకెండ్లో ఎలివేషన్లు ఇచ్చుకుంటూనే సాగిపోయారు. కానీ తీరా చూస్తే ఈ చిత్రం తమిళనాట కూడా ఆశించిన వసూళ్లు రాబట్టలేకపోయింది. తెలుగులో తొలి రోజే డిజాస్టర్ అని తేలిపోయింది. తమిళంలో ఓ వారం రోజులు ఓ మోస్తరు వసూళ్లు రాబట్టిన 'రెట్రో' తర్వాత చల్లబడిపోయింది. 'టూరిస్ట్ ఫ్యామిలీ' అనే చిన్న సినిమా.. సూర్య మూవీకి చెక్ పెట్టింది. దర్శకుడు శశికుమార్, సీనియర్ నటి సిమ్రన్ ముఖ్య పాత్రలు పోషించిన సినిమా ఇది. స్టార్లు లేకపోయినా కంటెంట్‌తో ఈ సినిమా ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. అభిషన్ అనే కొత్త దర్శకుడు చాలా హృద్యంగా ఈ సినిమాను తీసి ప్రేక్షకులను మెప్పించాడు.



# పెద్దాయన చేయనంటే సినిమా ఆపేయండి

బాలీవుడ్ కామెడీ బ్లాక్ బస్టర్స్ లో హేరాఫేరీది ప్రత్యేక స్థానం. 2000 సంవత్సరంలో వచ్చిన మొదటి భాగం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. మలయాళం సూపర్ హిట్ రాంజీరావ్ స్పీకింగ్ కు రీమేక్ అయినప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కన్నా గొప్పగా ఆడిన ఈ క్లాసిక్ కి కొనసాగింపుగా హేరాఫేరీ 2 ఆరేళ్ళ తర్వాత 2006లో వచ్చింది. ఇది కూడా బ్లాక్ బస్టరే. దర్శకుడు ప్రియదర్శన్ ఒక కొత్త ఒరవడికి దారి చూపారని పత్రికలు ప్రశంసలతో ముంచెత్తాయి. అయితే సుమారు రెండు దశబ్దాలు అవుతున్నా మూడో భాగం అదిగో ఇదిగో అంటున్నారు తప్ప ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. ఫైనల్ గా స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని ప్రకటనకు రెడీ అయ్యారు. మరికొద్ది రోజుల్లో స్టార్టవుతుందనంగా హేరాఫేరీ 3లో తాను నటించడం లేదంటూ పరేష్ రావల్ పేర్కొనడం మూవీ లవర్స్ గుండెల్లో బాంబు వేసినట్టయ్యింది. ఎందుకంటే సోడాబుడ్డి కళ్లద్దాలు పెట్టుకుని బాబురావు గణపత్ రావు ఆప్టేగా ఆయన పెర్ఫార్మన్స్ హేరాఫేరీ రెండు భాగాలను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. ఇద్దరు హీరోలు అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి ఉన్నప్పటికీ చాలా సీన్లలో తనదైన టైమింగ్ తో పరేష్ రావల్ డామినేట్ చేయడం రిపీట్ ఆడియన్స్ ని తీసుకొచ్చింది. హేరాఫేరీని తెలుగులో ధనలక్ష్మి ఐ లవ్ యుగా రీమేక్ చేస్తే అంత అనుభవమున్న సీనియర్ నరేష్ సైతం పరేష్ ని మ్యాచ్ చేయలేకపోయారు. కారణాలు ఏమైనా పరేష్ రావల్ లేకపోతే హేరాఫేరీ 3 ఆపేయమంటున్నారు సినీ



ప్రియులు. బాబురావు ఆప్టే లేకుండా ఈ సిరీస్ ని చూడలేమంటూ తేల్చి చెబుతున్నారు.


## ఆయ్ హీరో మొదటి సినిమా

జూనియర్ ఎన్టీఆర్ బావమరిదిగా ఇండస్ట్రీకి వచ్చినా బ్యాక్ టు బ్యాక్ మూడు హిట్లతో బాగానే దూసుకుపోతున్న హీరో నితిన్ నార్నె ఇటీవలే శ్రీవిష్ణు సింగిల్ లో చిన్న క్యామియో చేశాడు. అయితే ఇప్పటిదాకా నితిన్ నార్నె డెబ్యూ మూవీ రిలీజ్ కాలేదంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా అదే నిజం. శ్రీశ్రీశ్రీ రాజావారు పేరుతో రూపొందిన లవ్ కం యాక్షన్ ఎంటర్ టైనర్ జూన్ రెండో వారంలో విడుదల చేసేందుకు ప్లానింగ్ జరుగుతోందట. దీని ట్రైలర్ చాలా కాలం క్రితమే వచ్చింది. కొంచెం అటుఇటుగా రెండేళ్ల ముందే షూటింగ్ అయిపోయింది. కానీ రకరకాల కారణాల వాయిదా పడుతూ చివరికి మోక్షం దక్కించుకోనుందట.అలాని ఇదేదో అనుభవం లేని డెబ్యూ డైరెక్టర్ తీసిన సినిమా కాదు. శతమానం భవతి లాంటి నేషనల్ అవార్డు ఫ్యామిలీ మూవీ ఇచ్చిన సతీష్ వేగ్నేశ దర్శకుడు. ఇంత బ్రాండింగ్ ఉండి కూడా శ్రీశ్రీశ్రీ రాజావారు లేట్ కావడం ఆశ్చర్యమే. మ్యాడ్, ఆయ్, మ్యాడ్ స్క్వేర్ మూడు విజయవంతమయ్యాక నితిన్ నార్నెకు బాగానే మార్కెట్ పెరిగింది. వాటి సక్సెస్ లో తనది సోలో క్రెడిట్ కాకపోయినా ప్రామిసింగ్ హీరోగా మారిపోయాడు. కాకపోతే డెబ్యూ మూవీ ఇంత ఆలస్యం రావడం బిజినెస్ పరంగా నిర్మాతకు ఉపయోగపడుతుందేమో కానీ హీరోగా నితిన్ నార్నెకు దక్కే అడ్వాంటేజ్ తక్కువేనని చెప్పాలి టాక్ ఎక్స్ ట్రాడినరిగా వస్తే తప్ప. గతంలో విజయ్ దేవరకొండ, నిఖిల్ లాంటి యూత్ హీరోలు సైతం ఈ సమస్యను ఎదురుకున్నారు. ఒక బ్లాక్ బస్టర్ రాగానే ల్యాబ్ లో రిలీజ్ ఆగిపోయిన సినిమాలు తీసుకొచ్చి రిలీజ్ చేయడం జరిగింది.



## రాజాసాబ్ ఇప్పట్లో వస్తాడా..

ప్రభాస్ ఫ్యాన్స్ విపరీతమైన అంచనాలతో ఎదురు చూస్తూ వచ్చిన ది రాజా సాబ్ హఠాత్తుగా అప్డేట్లు ఆపేయడంతో కొన్ని నెలలు అయోమయం నెలకొన్న మాట వాస్తవం. ఒకపక్క ఫౌజీ షూట్ వేగంగా జరగడం లేనిపోని అనుమానాలను తీసుకొచ్చింది. తాజా సమాచారం మేరకు ది రాజా సాబ్ చిత్రీకరణ ఇంకో 30 రోజులు చేస్తే అయిపోతుందట. ఆ మేరకు దర్శకుడు మారుతీ ప్లానింగ్ సిద్ధం చేసి ఎక్కడ టాకీ పార్ట్ తీయాలి, పాటలకు ఏ లొకేషన్లు కావాలి వగైరా హోమ్ వర్క్ మొత్తం చేసి డార్లింగ్ డేట్స్ కోసం ఎదురు చూస్తున్నట్టు తెలిసింది. అన్నీ కుదిరితే ఈ నెలాఖరులో టీజర్ లాంచ్ చేయాలని చూస్తున్నారు. విదేశాల నుంచి ప్రభాస్ తిరిగి వచ్చేశాడు కాబట్టి ప్రధాన టెన్షన్ తీరినట్టే. ముందు రాజా సాబ్ టీజర్ డబ్బింగ్ చెప్పాక డేట్ల వ్యవహారం చూడబోతున్నాడు. ప్రస్తుతం తను అవసరం లేని సీన్లను తీస్తున్నారు. సంజయ్ దత్ తో పాటు ఇతర క్యాస్టింగ్ ఇందులో పాల్గొంటోందట. అంతా బాగానే ఉంది కానీ ప్రభాస్ ఏకబికిన ముప్పై రోజుల కాల్ షీట్స్ ఇవ్వడం అంత సులభంగా కనిపించడం లేదు. ఎందుకంటే ఫౌజీ కూడా సమాంతరంగా జరుగుతోంది. రెండింటికి అడ్జస్ట్ చేయగలిగితే ఇబ్బంది లేదు. కాకపోతే లుక్స్ పరంగా రెండూ ఒకటే కాదు కాబట్టి ఈ ఒక్క విషయంలో ఎలాంటి జాగ్రత్త తీసుకుంటారో చూడాలి. విడుదల తేదీ విషయంలో ది రాజా సాబ్ ఎలాంటి ఆప్షన్లు పెట్టుకోలేదని తెలిసింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీనే నిర్మించిన మిరాయ్ ఆగస్ట్ 1 విడుదల కాబోతున్న నేపథ్యంలో ప్రభాస్ మూవీని వీలైతే డిసెంబర్ లో థియేటర్లకు తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధమవుతోందని అంటున్నారు.



## మిథున్ చక్రవర్తికి బీఎంసీ నోటీసులు

ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు మిథున్ చక్రవర్తికి బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) షోకాజ్ నోటీసులిచ్చింది. మలాడ్‌లోని ఆయన ఆస్తిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారంటూ... ఈ నెల 10వ తేదీన బీఎంసీ అధికారులు ఈ నోటీసును పంపినట్లు తెలుస్తుంది. బీఎంసీ నోటీసు ప్రకారం... మిథున్ చక్రవర్తి తన ప్రాంగణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మెజనైన్ ఫ్లోర్‌ను ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించారు. మెజనైన్ ఫ్లోర్ అంటే రెండు అంతస్తుల మధ్య ఉండే అదనపు అంతస్తు. వీటితో పాటు, ఇటుకలతో కట్టిన గోడలు, చెక్క పలకలు, గాజు అద్దాలు, ఏసీ షీట్లతో 10x10 అడుగుల విస్తీర్ణంలో మూడు తాత్కాలిక నిర్మాణాలను కూడా అనుమతి లేకుండానే నిర్మించినట్లు బీఎంసీ గుర్తించింది. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని బీఎంసీ మిథున్ చక్రవర్తిని ఆదేశించింది. అలా చేయని పక్షంలో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 475 ఎ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



ఒకవేళ అనుమతి లేని నిర్మాణాలను తొలగించడంలో విఫలమైతే, ఈ సెక్షన్ కింద చర్యలు తీసుకునే అధికారం బీఎంసీకి ఉంటుంది.